క్లుప్తంగా

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న రమణ, ఏఈ వెంకటలక్ష్మి

విశాఖ విద్య: జీవీఎంసీ 90వ వార్డులోని కాకాని నగర్‌లో అభివృద్ధి పనులకు కార్పొరేటర్ బొమ్మిడి రమణ, జీవీఎంసీ అధికారులతో కలసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. రూ.19.70 లక్షల జీవీఎంసీ నిధులతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వర్క్ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

వాసుదేవరావుకు అభినందన



డాక్టరేట్ అందుకుంటున్న వాసుదేవరావు

మల్కాపురం: సామాజిక సేవా కార్యకర్త, విద్యావేత్త వాసుదేవరావు సేవలను గుర్తించి గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ (చెన్నై)గౌరవ డాక్టరేట్ ప్రకటించింది.అన్నామలైన ఆడిటోరియంలో శుక్రవారం ఆయన డాక్టరేట్ అందుకున్నారు. 58వ వార్డు పిలకవానిపాలెం లక్కీ అమర్ పాఠశాల ప్రిన్సిపాల్‌గా ఉన్న వాసుదేవరావు రక్తదాన శిబిరాలు నిర్వహించడంతో పాటు పేద విద్యార్థులకు ఉచిత విద్య, అనేక ప్రేరణత్మాకమైన వీడియోలు చేసినందుకు గుర్తుగా గౌరవ డాక్టరేట్ అందించారు.పారిశ్రామిక ప్రాంతానికి చెందిన విద్యా సంస్థల నిర్వాహకులు, గాజువాక విద్యా సంస్థల ప్రతినిధులు ఆయనకు అభినందనలు తెలిపారు.

యూత్ మారథాన్‌ను జయప్రదం చేయండి



మారథాన్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

మల్కాపురం: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఈ నెల 12న గాజువాక డిపో వద్ద గల వివేకానందుడి విగ్రహం నుంచి యూత్ మారథాన్ పేరిట 5 కే రన్ నిర్వహించనున్నారు. ఈ మేరకు శుక్రవారం బీజేపీ నాయకుడు పాలిమేర శ్రీనువాసరావు ఆధ్వర్యంలో శాంతిగిరికాలనీలో మారథాన్ పోస్టర్ ఆవిష్కరించారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ములకపల్లి ప్రకాష్, సతీష్,అనిల్‌కుమార్,గుత్తల సతీష్,పాలిమేర వంశీ,స్వామి వివేకానంద ట్రస్టు నిర్వాహకులు పాల్గొన్నారు.

డీసీసీబీ ముందు సొసైటీ ఉద్యోగుల ధర్నా



ధర్నా చేస్తున్న ఉద్యోగులు

విశాఖ విద్య: న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ మర్రిపాలెంలోని డీసీసీబీ ప్రధాన కార్యాలయం ముందు సొసైటీల ఉద్యోగులు శుక్రవారం ధర్నా చేశారు. సొసైటీలను ప్రైవేటీకరణ చేయవద్దని నినాదాలు చేశారు. సంఘాలకు రావాల్సిన డివిడెంట్ వెంటనే చెల్లించాలని,ఆప్కాబ్, డీసీసీబిలు ప్యాక్స్ ఉద్యోగు జీతాలు భరించాలని కోరారు. సంఘాల్లో ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని నినాదాలు చేశారు. రైతు సంఘాలను ప్రైవేటు వ్యక్తులకు, కార్పొరేట్ వ్యక్తులకు కట్టబెట్టవద్దని డిమాండ్ చేశారు.

మార్కెట్‌కు పండగ శోభ

- కిటకిటలాడిన షాపింగ్ మాల్స్
- ఫుట్‌పాత్ దుకాణాలకు పెరిగిన గిరాకీ



గోపాలపట్నం ప్రధాన రహదారిలో సందడి



వినియోగదారులతో రద్దీగా మెయిన్ రోడ్డు

గోపాలపట్నం: సంక్రాంతి శోభ వచ్చేసింది. కస్టమర్లను ఆకట్టుకునేలా షాపింగ్ మాల్స్, వస్త్ర దుకాణాలు దవళకాంతులతో మెరిసిపోతున్నాయి. ఎన్ఏడీ నుంచి గోపాలపట్నం వరకూ మెయిన్‌రోడ్డులో గల ఫుట్‌పాత్ షాపుల్లో కూడా సంక్రాంతి షాపింగ్ పోటాపోటీగా సాగుతోంది. కొనుగోలుదార్లతో మార్కెట్లు కిటకిటలాడుతున్నాయి. పండగ సమీపించడంతో రెండురోజులుగా వ్యాపారాలు ఊపందుకున్నాయి. దీంతో వ్యాపార సంస్థలు, **వస్త్ర దుకాణాలు కిటకిట**లాడుతున్నాయి.

పార్కింగ్‌కు అవస్థలు

దుకాణాలకు సెల్లార్లు లేక పోవడం, మరి కొన్ని **దుకాణాలకు సెల్లార్లు ఉన్నా** పార్కింగ్‌కు అవకాశం లేక పోవడంతో వాహనాలన్నీ రోడ్లపైనే పెడుతున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. రోడ్లమీద వ్యాపారాలు సాగించడం కూడా ట్రాఫిక్ సమస్యకు కారణమవుతోంది. రద్దీ సమయాల్లో వాహనాలు ఇష్టానుసారంగా నిలపకుండా ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



అలంకరణ వస్తువులు కొనుగోలు చేస్తున్న మహిళలు



ద్విచక్రవాహనంపై వ్యాపారం చేస్తున్న దృశ్యం

ఫుట్‌పాత్ దుకాణాల్లో సందడి

ఫుట్‌పాత్, రోడ్డు సైడు దుకాణాల్లో సందడి కనిపిస్తోంది. వ్యాపారులు కోల్‌కతా, చెన్నై, రాజస్తాన్, తిరుపూర్‌వంటి ప్రాంతాల నుంచి రెడీమేడ్ దుస్తులు తెచ్చి అమ్మకాలు సాగిస్తున్నారు. పలు వ్యాపార సంస్థలు స్టాక్ క్లియరెన్స్‌ల పేరిట ఆఫర్లను ప్రకటించడం ద్వారా వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నాయి. దీంతో ఉదయం నుంచి రాత్రి పొద్దు పోయేవరకూ ఇసుకేస్తే రాలనంతగా జనాలతో రద్దీ నెలకుంటోంది. మరో వైపు కిరణా సామగ్రి దుకాణాలు సైతం కిటకిటలాడుతున్నాయి. పిండివంటలకు అవసరమైన పప్పులు, నూనె, కొత్తబెల్లం కొనుగోలుకు వినియోగదారులు పోటెత్తుతున్నారు. అలంకరణ వస్తువులు లభించే దుకాణాలు సైతం రద్దీగా ఉన్నాయి.

స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలి



గుల్లలపాలెంలో నినాదాలు చేస్తున్న సీపీఎం నాయకులు

మల్కాపురం: స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవాల్సిన పాలకులు దాన్ని ప్రైవేటీకరించి.. నమ్ముకున్న వారి నోట్లో మట్టి కొట్టే విధంగా వ్యవహరిస్తున్నారని సీపీఎం మల్కాపురం జోన్ నాయకుడు ఆర్.లక్ష్మణమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యంలో 60వ వార్డు గుల్లలపాలెంలో శుక్రవారం నిరసన చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న లక్ష్మణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ రంగ పరిశ్రమలను తాకట్టు పెట్టి ప్రైవేట్ వ్యక్తులను కాపాడుకుంటున్న బీజేపీ సర్కార్‌కు రానున్న కాలంలో ప్రజలు,కార్మికులు తగు బుద్ధి చెబుతారన్నారు. ఎంతో మంది పోరాటం.. కొంత మంది ప్రాణత్యాగాల ఫలితంగా ఏర్పడిన స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించాలనే యోచనను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీయూసీ పాకెట్ క్యాలెండర్ ఆవిష్కరణ



పాకెట్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి అమర్‌నాథ్ తదితరులు

మల్కాపురం: కార్మికులకు తమ నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎల్లప్పుడూ అండగా నిలుస్తారని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. హిందుస్థాన్ షిప్‌యార్డ్ వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ నాయకులు ముద్రించిన 2025 పాకెట్ క్యాలెండర్‌ను శుక్రవారం సాయంత్రం తన నివాసంలో అమర్‌నాథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పలు రంగాల్లో పని చేస్తున్న కార్మికులకు వేతనాలు సకాలంలో ఇవ్వడం లేదన్నారు.వారికి అధికారంపై వ్యామోహం తప్పా పాలనపై దృష్టి లేదన్నారు. కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేసే పార్టీ వైఎస్సార్‌సీపీ అన్నారు. 60వ వార్డు కార్పొరేటర్ పి.వి.సురేష్, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో షిప్‌యార్డ్ వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు దొడ్డి రమేష్,కార్యదర్శి చిన్నయ్యసూరి, గౌరవ అధ్యక్షుడు నూకరాజుతో పాటు యూనియన్ ముఖ్య నాయకులు,40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంపీవీ వైరస్‌పై అవగాహన



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ బి.పి.రాజు

మల్కాపురం: జీవీఎంసీ 61వ వార్డు ఇండస్ట్రియల్ కాలనీలోని జీవీఎంసీ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం హెచ్‌ఎంపీవీ వైరస్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.పి.రాజు మాట్లాడుతూ ఈ వైరస్ రెండేళ్ల నుంచి 12 ఏళ్ల మధ్య వారితో పాటు 60 ఏళ్లు దాటిన వారికి ఎక్కువగా సోకే అవకాశాలు ఉన్నాయన్నారు. జలుబు,దగ్గు,జ్వరం వంటి సమస్య ఉంటుందన్నారు.తరచూ చేతులు శుభ్ర పరుచుకోవడం, జన సంచారం అధికంగా ఉన్న ప్రదేశాల్లో సామాజిక దూరం పాటించడంతో పాటు మాస్కులు వేసుకోవాలని సూచించారు.

చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి




గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

గోపాలపట్నం: కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడు. ఎయిర్‌పోర్టు పోలీసులు తెలిపిన వివరాలు.. ఈ నెల 6న ఆర్అండ్‌బీ జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై పడి ఉన్న గుర్తు తెలియని వ్యక్తిని 108 వాహనంలో కేజీహెచ్‌కు తరలించారు. కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ అతను శుక్రవారం మృతి చెందాడు. ఈ వ్యక్తిని గుర్తిస్తే ఎయిర్‌పోర్టు పోలీసులకు 0891 2520812, సీఐ 9440904350 నంబర్లకు ఫోన్ చేసి సమాచారమివ్వాలని కోరారు.

సంక్రాంతి వచ్చె.. సందడి తెచ్చె



ఇంటి ముందు సంక్రాంతి ముగ్గు వేస్తున్న మహిళ



దూ దూ బసవన్న సందడి



ములగాడ హౌసింగ్‌లో సందడి



కేవీ-1లో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు



ప్రతిభ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



సంక్రాంతి సంబరాల్లో ఆకట్టుకున్న ఎన్ఏడీ కేవీ విద్యార్థుల ప్రదర్శన



సంక్రాంతి ఉత్సవాల్లో విద్యారులు, ఉపాధ్యాయులు

మల్కాపురం: సంక్రాంతి వచ్చింది. సందడి తెచ్చింది. పశ్చిమ నియోజకవర్గంలోని పలు పాఠశాలలతో పాటు పారిశ్రామిక ప్రాంతంలో సంక్రాంతి సందడి మొదలైంది. మహిళలు తమ ఇళ్ల ముందు సంక్రాంతి ముగ్గులు వేస్తూ సంక్రాంతి పండగకు స్వాగతం పలుకుతున్నారు. 59వ వార్డు ములగాడ హౌసింగ్ కాలనీ వాసులు సంక్రాంతి ముగ్గులు వేసి గొబ్బెమ్మలను ఏర్పాటు చేసి భోగి మంటలు వేసి సందడి చేశారు.హరిదాసు హరి నామాన్ని స్మరిస్తూ వీధుల్లో తిరిగారు.

ప్రతిభ పబ్లిక్ పాఠశాలలో ముందుగా సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. బసవన్నను తీసుకుని వచ్చి అప్పన్న కీర్తనలు ఆలపిస్తూ సందడి చేశారు.

కేవీ–1లో వైభవంగా సంక్రాంతి సంబరాలు

సింధియా: సింధియా సమీపంలోని నౌసెనాబాగ్ కేంద్రీయ విద్యాలయం-1లో శుక్రవారం సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుదీర్‌కుమార్ మైంగి ఆధ్వర్యంలో విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుధీర్‌కుమార్ మాట్లాడుతూ పండగ విశిష్టతను చాటి చెప్పడానికి సంక్రాంతి సంబరాలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఎన్ఏడీ కేవీలో..

గోపాలపట్నం: ఎన్ఏడీ కేంద్రీయ విద్యాలయంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. భోగి మంట చుట్టూ పాటలు పాడుతూ విద్యార్థులు సందడి చేశారు. వైస్ ప్రిన్సిపాల్ వై.స్నేహలత, గౌరీశంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తర ద్వార దర్శనం.. పులకించిన భక్తజనం

ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి పూజలు



మర్రిపాలెం వుడా లేఅవుట్‌లో సీతారామలక్ష్మణ సమేత స్వామి



కొత్తపాలెంలో క్యూలైన్‌లో భక్తులు



విమాన్‌నగర్‌లోని వైకుంఠ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే గణబాబు



గొల్లవీధి కృష్ణాలయంలో పూజల్లో పాల్గొన్న మహిళలు



విశేష అలంకరణలో ప్రసన్న వేంకటేశ్వరస్వామి



కీర్తనలు ఆలపిస్తున్న మహిళలు

విశాఖ విద్య: వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జీవీఎంసీ 52వ వార్డు మర్రిపాలెం వుడాలే అవుట్‌లోని వరసిద్ధి వినాయక ఆలయంలో స్వామికి పంచామృతాలతో అభిషేకం జరిపించారు. సీతారామలక్ష్మణ సమేత మూర్తులను ఆలయ ప్రాంగణంలోని ప్రత్యేక వేదికపై అధిష్టింపజేసి పూజలు నిర్వహించారు. భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పురోహితులు లింగమూర్తి భక్తుల గోత్రనామాలతో పూజలు జరిపించి, తీర్థ ప్రసాదాలు అందించారు. ఎమ్మెల్యే గణబాబు స్వామిని దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ డి. సూర్యనారాయణ, ప్రసాద్ రెడ్డి, కార్యదర్శి ఐవీ శంకసరావు, జాయింట్ సెక్రటరీ డాక్టర్ శిరీష,శివ ప్రసాద్, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, రత్నకుమారి, సునీత ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

➡ జీవీఎంసీ 90వవార్డు పరిధి విమాన్‌నగర్‌లోని వైకుంఠ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారు జాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో స్వామిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్నారు. ఎమ్మెల్యే గణబాబు, కార్పొరేటర్ బొమ్మిడి రమణ తదితరులు వేంకటేశ్వరస్వామిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు డి.బీమారావు, పి. రాజు, కమిటీ సభ్యులు పి. రవి, బి. శ్రీనివాసు, వి. శ్రీకాంత్,విమాన్ నగర్ కాలనీ అసోసియేషన్ కార్యదర్శి పి. నాగు, లలిత కుమారి తగిన ఏర్పాట్లు చేశారు.

పోటెత్తిన భక్త జనం

గోపాలపట్నం: జీవీఎంసీ 89వ వార్డు కొత్తపాలెం ప్రసన్నవేంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. స్వామిని ఉత్తర ద్వారంలో దర్శనం చేసుకునేందుకు క్యూ కట్టారు.స్వామిని కనులారా దర్శించుకుని ఆలయం గర్భగుడిలో మూల విరాట్‌కు అభిషేకాలు, అర్చనలు చేశారు.

పారిశ్రామిక ప్రాంతంలో..

మల్కాపురం: వైకుంఠ ఏకాదశి సందర్భంగా పారిశ్రామిక ప్రాంతంలోని వేంకటేశ్వరస్వామి,కృష్ణాలయాలు, రామాలయాల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జీవీఎంసీ 61వ వార్డు మల్కాపురం గొల్లవీధిలోని కృష్ణాలయంలో విజ్ఞాన మండలి యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణుడికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అలాగే ఇదే వార్డు నగరాల వీధిలోని రామాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. పూజల్లో పాల్గొన్న మహిళలు గోవింద నామాలను జపించారు. ఏకాదశి విశిష్టతను అర్చకులు భక్తులకు వివరించారు.సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామిని పల్లకీలో అంగ రంగ వైభవంగా ఊరేగించారు.

➡ పకాష్‌నగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

➡ 59వ వార్డు ములగాడ హౌసింగ్‌కాలనీలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తర ద్వారంలో స్వామిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాల్లో వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీయాదవ్,నాయకులు పుర్రె సురేష్‌యాదవ్ తదితరులు పూజలు చేశారు.

పూడికల తొలగింపు



పూడికల తొలగింపును పరిశీలిస్తున్న ఏఎంహెచ్‌వో అప్పలనాయుడు తదితరులు



పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు

గోపాలపట్నం: బీఆర్‌టీఎస్ ప్రధాన రహదారిలో డక్టుల్లో పేరుకుపోయిన వ్యర్థాలను శుక్రవారం జోన్–8 ప్రజారోగ్య శాఖ అధికారులు, పారిశుధ్య కార్మికులు తొలగించారు. పనులను ఏఎంహెచ్‌వో అప్పలనాయుడు, ఎస్ఎస్ వెంకటరమణ పర్యవేక్షణలో 91, 92,93 శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది దగ్గరుండి చేయించారు. ఏఎంహెచ్‌వో అప్పలనాయుడు మాట్లాడుతూ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. టెండర్ ప్రక్రియ పూర్తి కాగానే పనులు చేపడతామని తెలిపారు. అంతవరకు ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామని తెలిపారు.

వేయి కలువలతో పూజ



ప్రత్యేక పూజలు చేస్తున్న కార్పొరేటర్ నాగేశ్వరరావు

సింధియా: జీవీఎంసీ 40వ వార్డు ఏకేసీకాలనీలోని రామాలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు నరసింహమూర్తి శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని వెయ్యి కలువ పూలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాయంత్రం పుర వీధుల్లో స్వామి ఉత్సవ మూర్తులను మేళతాళాలతో ఘనంగా ఊరేగించారు.కార్యక్రమంలో కోరుకొండ శ్రీను, అడపా రమణ, రామారావు, రామునాయుడు, రాజేశ్వరి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.